## :: సుందరకాండ పఠనం – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 18.12.2020 ::

01. పల్లవి : చక్కని తల్లికి చాంగుభళా తన ।
చక్కెర మోవికి చాంగుభళా ॥ ॥ చక్కని ॥

02. చరణం : కులికెడి మురిపెపు కుమ్మరింపు తన ।
సళుపు చూపులకు చాంగుభళా ।
పలుకుల సొలపుల పతితో కసరెడి ।
చలముల యలుకకు చాంగుభళా ॥ ॥ చక్కని ॥

03. చరణం : కిన్నెరతో పతి కెలన నిలుచు తన ।
చన్ను మొఱుగులకు చాంగుభళా ।
ఉన్నతి పతిపై నొరగి నిలుచు తన ।
సన్నపు నడిమికి చాంగుభళా ॥ ॥ చక్కని ॥

04. చరణం : జందెపు ముత్యపు సరుల హారముల ।
చందనగంధికి చాంగుభాళా ।
విందయి వేంకటవిభు పెనచిన తన ।
సందిదండలకు చాంగుభళా ॥ ॥ చక్కని ॥

\- \- \-